క్లుప్తంగా

శ్రీ వీరభద్రస్వామి కల్యాణానికి విప్ హాజరు



స్వామివారి కల్యాణంలో విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి: మండలంలోని కల్వకోటలో శ్రీ వీర భద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి శుక్ర వారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, పాడిపంటలు సంవృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవదుర్గ అమ్మవారికి జెడ్పీ చైర్‌పర్సన్ పూజలు



పూజలు చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ దంపతులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం మోతె శివారులోని నవదుర్గ అమ్మవారిని జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ దంపతులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం చేసి, ఒడి బియ్యం సమర్పించారు. ఎమ్మెల్సీ కవితకు అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న భోగ శ్రావణి

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బందెల మల్లయ్య, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, నారాయణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పెగడపల్లి: మండలంలోని నంచర్ల గ్రామంలో శుక్రవారం ముత్యాల పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. దాతల విరాళాలతో ఈ ఆలయ నిర్మాణానికి పూనుకున్నట్లు నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

నిరుపేద యువతి వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలు అందిస్తున్న సత్యసాయి భజన మండలి సభ్యులు

రాయికల్: పట్టణంలోని నిరుపేద యువతి గొల్లపల్లి నవ్య వివాహానికి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తెమెట్టెలు, తాంబూలం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పావని, రాయికల్ కన్వీనర్ గాజంగి అశోక్, సభ్యులు సుభాష్‌రాజ్, మండలోజు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం



జెర్సీ ఆవిష్కరిస్తున్న సంజీవ్, రాంప్రసాద్

మల్లాపూర్: క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని మినీస్టేడియంలో లయన్స్ క్లబ్ ఫ్రాంచైజీ క్రీడాకారులకు అందించే స్పోర్ట్స్ టీ-షర్టు(జెర్సీ)లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రిజినల్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

కంకర వేసి.. వదిలేశారు..

- నిలిచిన రోడ్డు పనులు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు



కంకర వేసి వదిలేసిన కోరుట్ల-నాగులపేట రోడ్డు

కోరుట్ల రూరల్: కోరుట్ల పట్టణ శివారు పెద్దవాగు నుంచి సంగెం మీదుగా నాగులపేట వరకూ ఉన్న బీటీ రోడ్డు మరమ్మతు పనులు నిలిచి పోవటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పనుల కోసం పంచాయతీరాజ్ నిధులు రూ. 1.35 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో రోడ్డు మరమ్మతు,బీటీ రోడ్డు నిర్మాణం, కల్వర్టుల నిర్మాణం, సైడ్ బర్మ్‌లు వేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ టెండర్‌లో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాలుగు నెలల క్రితం నాగులపేట శివారు నుంచి సంగెం గ్రామం వరకు పాత రోడ్డును తవ్వి కాంక్రిట్ వేసి వదిలేశారు. పనులు అర్ధాంతరంగా వదిలి వేయటంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

కేజీవీల్స్ ట్రాక్టర్లు నడుస్తున్నాయని..

మూడు నెలల క్రితం పొలం రోడ్డుపై కేజీవీల్స్ ట్రాక్టర్లు నడుస్తున్నాయనే కారణంతో తవ్విన రోడ్డుపై కంకర వేసి అలాగే వదిలి పెట్టారు. ట్రాక్టర్ల కేజీవీల్స్ పనులు పూర్తయి రెండు నెలలు కావస్తోంది. అయినప్పటికీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించటంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాగులపేట గ్రామస్తులు కోరుట్ల పట్టణానికి వెళ్లేందుకు షార్ట్ కట్ రోడ్డుగా ఉపయోగిస్తారు.యెఖీన్‌పూర్, సంగెం గ్రామాలకు వెళ్లేందుకు ఈ రోడ్డు మార్గాన్నే ప్రయాణిస్తారు. సంగెం నుంచి నాగులపేట హైస్కూల్‌కు విద్యార్థులు కాలి నడకన, సైకిళ్లపై ఈ మార్గం ద్వారానే వెళ్తారు. రోడ్డు కంకర వేసి వదిలిపెట్టడంతో వీళ్లంతా ఇబ్బందులు పడుతున్నారు. కంకర వేసిన కొత్తలో నెల రోజుల పాటు బస్సులు కూడా సంగెం గ్రామానికి వెళ్లలేదు. దీంతో ప్రయాణికులు కోరుట్ల, నాగులపేట వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కంకర వేసి వదిలేసిన రోడ్డు పైనే ప్రస్తుతం బస్సులు నడుస్తున్నప్పటికీ టూవీలర్స్, కాలినడకన, సైకిళ్లపై వెళ్లే ప్రయాణికులకు అవస్థలు తప్పటం లేదు.

ఇంకా ప్రారంభించని కల్వర్టుల పనులు

ఈ రోడ్డు పనుల్లో భాగంగా సంగెం, కోరుట్ల మధ్య రెండు కల్వర్టులు నిర్మించాల్సి ఉన్నప్పటికీ ఆ పనులను కూడా ఇప్పటికీ ప్రారంభించలేదు. శిథిలావస్థలో ఉన్న కల్వర్టుల కారణంగా ప్రయాణికులు గతంలో రోడ్డు ప్రమాదాలకు గురయ్యారు. రాత్రివేళల్లో రోడ్డు కనిపించక కల్వర్టుల వద్ద రోడ్డు సరిగా లేక వర్షాకాలంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలం మరో రెండున్నర నెలల్లో ప్రారంభం కానుండటంతో రోడ్డు పనులు పూర్తవుతాయో లేదోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అధికారుల నిర్లక్ష్యం..

రోడ్డు మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆన్‌లైన్ టెండర్ ప్రక్రియ, అగ్రిమెంట్ కూడా పూర్తి చేసిన అధికారులు పనుల జాప్యంపై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మళ్లీ వర్షాకాలం ఈ రోడ్డుపై ప్రయాణించటం ఇబ్బందేనని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు.

రోడ్డు అధ్వానంగా తయారైంది



భారీ వర్షాలతో రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది. ప్రస్తుతం మరమ్మతు కోసం కంకర వేసి వదిలేసి మరింత అధ్వానంగా తయారు చేశారు. అలాగే వదిలి పెడితే రాబోయే వర్షాకాలంలో ప్రజలు నడవలేని పరిస్థితి ఉంటుంది. అధికారులు శ్రద్ధ తీసుకుని వెంటనే పనులు ప్రారంభించాలి. లేకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేసి కూడా నిరుపయోగమే.

– లవంగ సాగర్, నాగులపేట

అధికారులు శ్రద్ధ తీసుకోవాలి



రోడ్డు పనులను ప్రారంభించేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలి. దెబ్బతిన్న రోడ్డుపై టూవీలర్‌పై రోజూ కోరుట్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం. కల్వర్టులు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. వర్షాకాలం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేలా కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకొచ్చి వర్షాకాలంలోపు రోడ్డు పూర్తి చేయాలి.

– పల్లి ప్రకాశ్, సంగెం

ఘనంగా లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం



చల్‌గల్‌లో రథం లాగుతున్న భక్తులు



రాయికల్: రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను రథంపై ఆసీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గంగారెడ్డి, సతీశ్, సురేశ్, శేఖర్, దయాకర్, శ్రీను, నారాయణ, రంజిత్, రమేశ్ పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని చెర్లకొండాపూర్‌లో లక్ష్మీ నృసింహస్వామి రథోత్సవం శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలోని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథంపై ప్రతిష్ఠించి ఆలయం చుట్టూ తిప్పారు. వివిధగ్రామాలకు చెందిన భక్తులు రథోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా శ్రీ దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం శ్రీ కనక దుర్గాసేవా మండలి కమిటీ ఆధ్వర్యంలో దశమ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆరు గ్యారంటీలతో పేదల అభ్యున్నతికి కృషి



నాయకులతో మాట్లాడుతున్న కృష్ణారావు

మల్లాపూర్: ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలను అమలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్‌పార్టీ మండల కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల్లోనే 90శాతానికి పైగా అమలు చేసిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మల్లాపూర్ మినీస్టేడియంలో ఎంపీఎల్ లీగ్ ఫ్రాంచైజీల జెర్సీలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పూంద్ర శ్రీనివాస్‌రెడ్డి, సుంకేటి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

‘జీవన్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయం’

కోరుట్ల: నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి భారీ మెజార్టీ ఖాయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం అన్నారు. కోరుట్లలో శుక్రవారం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎంసీ చైర్మన్ కొంతం రాజం, మాజీ కౌన్సిలర్ అబ్దుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

డిపాజిట్‌దారులందరికీ డబ్బులు చెల్లిస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ బద్దం అంజిరెడ్డి

మల్లాపూర్: సహకార సంఘంలో కాలపరిమితి ముగిసిన డిపాజిట్‌దారులు అందరికీ డబ్బులు చెల్లిస్తామని ప్యాక్స్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి అన్నారు. మండలంలోని సిరిపూర్ సహకార సంఘం ఆవరణలో శుక్రవారం ప్యాక్స్ పాలకవర్గ సభ్యులు, రైతులతో మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సిరిపూర్ సహకార సంఘంలో 244మంది రైతులు సుమారు రూ.3.56 కోట్ల వరకు డిపాజిట్ చేశారన్నారు. వీరిలో గత సీఈవో నిర్వాహకంతో కొంత మంది డిపాజిట్ల కాలపరిమితి ముగిసిపోయిన వారికి డబ్బులు చెల్లించలేదన్నారు. మరికొంత మంది డిపాజిట్లను రద్దు చేసుకున్న వారికి నగదును ఇవ్వలేదన్నారు. వారికి త్వరలోనే నగదును చెల్లిస్తామని భరోసా కల్పించారు. సమావేశంలో వైస్ చైర్మన్ దూలూరు సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

బోరు ప్రారంభం

మల్యాల: మండల కేంద్రంలోని 16 వార్డు ఖబరస్థాన్‌లో బోరు వేయించాలని ముస్లిం కమిటీ విన్నపం మేరకు దొంతరవేణి శేఖర్ రూ.67 వెచ్చించి బోర్ వేయించారు. శుక్రవారం దొంతరవేణి గంగాధర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం కమిటీ సభ్యులు శేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సునీల్, చందు, అలంకార్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుల నియామకం



చంద్రయ్యకు నియామక పత్రం ఇస్తున్న మారుతి

గొల్లపల్లి : టీపీసీసీ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ ఆధ్వర్యంలో జగిత్యాల లోని మూడు నియోజకవర్గాల అధ్యక్షులను నియమించారు. ధర్మపురి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడిగా చిల్వాకోడూర్‌కు చెందిన చొప్పదండి చంద్రయ్య, జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల అధ్యక్షులుగా ఎండీ నాసర్‌లను నియమించారు. తమ నియామకానికి సహకరించిన జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు.

హక్కుల సాధనకు బీసీలు ఉద్యమించాలి



నియామక పత్రాలు అందిస్తున్న వెంకటేశ్వర్లు

మెట్‌పల్లి: హక్కుల సాధనకు బీసీలు ఐక్యంగా ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో శుక్రవారం సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడిగా ఆర్మూర్ రంజిత్‌తో పాటు పలువురిని పలు పదవుల్లో నియమించారు. వారికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పుప్పాల లింబాద్రిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మెల శంకర్, ఆకుల శ్రీనివాస్, అవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, గంగోని సురేష్, బాస నర్సింగరావు తదితరులున్నారు.

ఘనంగా గుడ్‌ఫ్రైడే



భూషణరావుపేట చర్చిలో ప్రార్థనలు



ఇబ్రహీంపట్నంలో..



పెగడపల్లి చర్చిలో..

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్, పొలాస, వెల్దుర్తి గ్రామాల్లో శుక్రవారం క్రైస్తవుల సోదరులు భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్, తాండ్ర్యాల గ్రామాల్లోని చర్చీల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లోని క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రార్థన మందిరాల్లో క్రైస్తవులు పాల్గొని ఏసు ప్రభువును స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు.

ఇబ్రహీంపట్నం:మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలను చేశారు.

నేటి నుంచి పెద్దాపూర్ మల్లన్న జాతర



ఉత్సవాలకు ముస్తాబైన మల్లన్న ఆలయం

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ మల్లన్న స్వామి ఆలయం జాతర ఉత్సవాలకు ముస్తాబైంది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయాన్నే మల్లన్న స్వామి మూల విరాట్‌ను ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గోదావరికి తీసుకెళ్తారు. అక్కడ గంగాజలాలతో జలాభిషేకం చేసి పూజలు నిర్వహించి తిరిగి ఆలయానికి తీసుకువచ్చి పునఃప్రతిష్ఠ చేస్తారు. అదే రోజు అర్ధరాత్రి 12 గంటలకు మల్లన్న కల్యాణాన్ని జరిపి, ఆదివారం జాతర నిర్వహిస్తారు. భక్తులు మల్లన్న స్వామిని దర్శించుకున్న అనంతరం మధ్యాహ్నం తర్వాత బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మల్లన్నకు నైవేద్యంగా చూపుతారు. అలాగే గొర్రె పిల్లలు,బెల్లాన్ని కానుకగా స్వామివారికి సమర్పిస్తారు. ఆ తర్వాత స్వామి వారి రథోత్సవం నిర్వహిస్తారు. మంగళవారం నాగవెల్లి,ఒగ్గుకథలు,బుధవారం అగ్నిగుండంలో భక్తులు నడిచి మొక్కులు చెల్లించుకుంటారు.ప్రతి ఏటా హోలీ పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం మల్లన్న స్వామికి బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తోంది. లక్షకు పైగా భక్తులు జాతరకు తరలివచ్చి సుమారు 50 నుండి 70 వేల మంది భక్తులు మల్లన్నకు బోనాలు సమర్పిస్తుంటారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



భూషణరావుపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాంబాబు



బీర్‌పూర్ మండలం మోతీనగర్‌లో..

కథలాపూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. మండలంలోని భూషణరావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు వరిధాన్యాన్ని ఆరబెట్టి అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, సివిల్ సప్లై డీఎం హతిరాం, సహకార ఇన్‌స్పెక్టర్ వేణుమాధవ్, సీఈవో అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీవో సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం.డీ నిజామొద్దిన్, ఏఎంసీ కార్యదర్శి సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని సర్వాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మల్యాల సొసైటీ అధికారులు శుక్రవారం ప్రారంభించారు.కార్యక్రమంలో అశోక్, పాక్స్ సీఈవో మిట్టపల్లి గోవర్ధన్, సిబ్బంది సురేశ్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

రాయికల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం సీఈవో ఎలిగేటి రవికుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ సహకార సంఘం ఆధ్వర్యంలో మైతాపూర్, రాయికల్, శివాజీనగర్, రామాజీపేట, మూటపల్లి, కొత్తపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో భూమేశ్, మహేశ్, శంకర్, సురేశ్, మహేశ్, ప్రశాంత్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

మల్లాపూర్: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మెట్‌పల్లి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎండీ.సిద్ధిక్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డ్‌లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ సీఈవో పాదం భూమేశ్, రైతులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ కార్యదర్శి సురేందర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మోతీనగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ లచ్చయ్య, మల్లారెడ్డి, సీఈవో అయ్యోరి తరుపతి, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రాయికల్: కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న సీఈవో రవికుమార్